క్లుప్తంగా

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



పొన్నూరు: రానున్న వేసవి దృష్ట్యా అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పొన్నూరు అగ్నిమాపక అధికారి కె. ప్రసాదరావు తెలిపారు. రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గత ఏడాది కాలంలో అగ్ని ప్రమాదంలో మరణించిన సిబ్బందికి నివాళులర్పించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు చేపట్టాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి కేంద్రాధికారి ప్రసాదరావు పలు సూచనలు తెలియజేశారు. ఈ నెల 20 వరకు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

పెదపలకలూరులో శాంతి ర్యాలీ


గుంటూరు రూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రిపై రాళ్ల దాడి చేసి చేయటం రాక్షస చర్య అని వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూనె ఉమామహేశ్వరరెడ్డి అన్నారు. ఆదివారం 40వ డివిజన్ పెదపలకలూరు గ్రామంలో పట్టుపల్లి మరియబాబు, శివాలశెట్టి రాధ, జానీ, ఎమ్ రత్నరాజు, మురళి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడికి నిరసనగా శాంతి ర్యాలీని నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లలో శాంతి ర్యాలీలో భాగంగా నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాలు జగనన్నకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్చుకోలేక దాడులకు పాల్పడుతున్నారన్నారు. జగనన్నపై దాడిచేసిన నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాబుబాషా, హుస్సేన్, శ్రీదేవి, సంగీతరావు, గోపి, కోటి, వెంకటరామయ్య వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

కుటిల రాజకీయాలకు పుట్టినిల్లు 'కూటమి'



కాకుమాను: కుటిల రాజకీయాలకు పుట్టినిల్లు కూటమేనని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఖాసీం పీరా అన్నారు.ఆదివారం రాత్రి మండల కేంద్రం పెదనందిపాడు పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిని ఖండిస్తూ పార్టీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయలేక మరో రెండు పార్టీలతో పొత్తు పెట్టుకుని ప్రతిపక్షనేత చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రిపై అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలెవరూ నమ్మక పోవడంతో ఎన్నికల్లో అపజయం తప్పదనే భయంతో కావాలనే గత రాత్రి ముఖ్యమంత్రిపై టీడీపీ హత్యాయత్నానికి పాల్పడినట్లు ఆరోపించారు.
'మేము సిద్ధం' బస్సుయాత్రకు రోజు రోజుకు ప్రజాదరణ పెరగడం, చంద్రబాబు చేస్తున్న ప్రచారానికి ప్రజలు కేవలం పదులు, వందల సంఖ్యలో మాత్రమే హాజరు కావడంతో అక్కసుతో కావాలనే ముఖ్యమంత్రిపై హత్యాయత్నానికి ప్రయత్నించినట్లు వివరించారు.జననేతపై జరిగిన హత్యాయత్నానికి కారకులెవరో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని తెలిపారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో తమ ఓటు హక్కు ద్వారా కూటమికి రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. సమావేశంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రీ గౌరీ విశ్వేశ్వరస్వామి కల్యాణం



పాత గుంటూరు: బ్రాడీపేట రెండో లైనులోని శ్రీ గౌరీ విశ్వేశ్వరాలయంలో స్వామివారి జన్మ నక్షత్రం సందర్భంగా ఆదివారం కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు జరిపారు. అనంతరం అర్చకుడు గౌరీ విశ్వేశ్వర శర్మ కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఉభయదాతలుగా పొన్నలూరి సీతారామాంజనేయులు, సీతారత్నకుమారి దంపతులు పాల్గొన్నారు. భక్తులు స్వామిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి, పవన్‌కుమార్ శర్మ, చక్రపాణి పర్యవేక్షించారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

- వైఎస్సార్ సీపీ పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ
- పొన్నూరులో ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అంబటి మురళీకృష్ణ, నాయకులు



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బలసాని కిరణ్‌కుమార్

పొన్నూరు: అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ ఆదర్శనీయుడని వైఎస్సార్ సీపీ పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ అన్నారు. ఆదివారం పొన్నూరులో అంబేడ్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ సెంటర్‌లోని బాబా సాహెబ్ విగ్రహానికి మురళీకృష్ణతో పాటు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ చిత్రపటంతో ముస్తాబైన ట్రాక్టర్‌ను ఆయన నడిపారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేడ్కర్ నిరుపేద కుటుంబంలో జన్మించినా కఠోర శ్రమతో ఉన్నత స్థానాలకు ఎదిగారన్నారు. రాజ్యాంగాన్ని రచించి దేశానికి బహుమతిగా అందించారని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో మురళీకృష్ణతో పాటు పలువురు రక్తదానం చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్.రూత్‌రాణి, జెడ్పీటీసీ సభ్యులు కర్లపూడి రమేష్, ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పెరికల కృష్ణమోహన్, నాయకులు షేక్.నాజర్, బొనిగల వేణుప్రసాద్, మాము, అంబటి వెంకటేశ్వరరావు, వట్టిప్రోలు రంగారావు, బోయి నాగరాజు, గేరా సంజీవ్, అనిలా కుమారి, పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్
ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్

గుంటూరు రూరల్: పేదలు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్ అన్నారు. ఆదివారం అంబేడ్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని నగరంలోని వికాస్‌నగర్ నందున్న ఎమ్మెల్యే అభ్యర్థి క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో పుట్టి విద్యాపరంగా దేశ విదేశాల్లో 32 డిగ్రీ పట్టాలు పొందిన గొప్ప మేధావి అంబేడ్కర్ అని అన్నారు. అప్పటి సమాజం అత్యంత దారుణమైన పరిస్థితుల్లో ఉన్నా ఆయన ఒక జ్ఞాన బాంధాగారంగా ఎదిగారన్నారు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని తన ఆశయ సాధన కోసం జీవితాన్ని పణంగా పెట్టి దేశానికి రాజ్యాంగాన్ని అందించి చిరస్మరణీయులయ్యారన్నారు. అంబేడ్కర్ ఆశయాల సాధన దిశగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. అంబేడ్కర్ ఆశయాలతో పేదల అభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక నాయకుడు జగనన్న మాత్రమేనన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలు కార్పొరేషన్‌ల డైరెక్టర్‌లు, యార్డ్ డైరెక్టర్‌లు, చైర్మన్‌లు, సొసైటీ చైర్మన్‌లు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు తదితరులున్నారు.

దార్శనికుడు అంబేడ్కర్
కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొరివి వినయ్‌కుమార్

ప్రత్తిపాడు: డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ దార్శనికుడని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొరివి వినయ్‌కుమార్ అన్నారు. నియోజకవర్గ కేంద్రం ప్రత్తిపాడులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. హాజరైన కిరణ్‌కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగ రచన ద్వారా నవ భారత సమాజ నిర్మాణానికి కృషి చేశారన్నారు. ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాలతో ప్రత్తిపాడు బస్టాండ్ వద్ద భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి రాష్ట్ర కోకన్వీనర్, గుంటూరు జిల్లా ఇన్‌చార్జి ఏటుకూరి విజయ్ కుమార్ మాదిగ, గుంటూరు జిల్లా కన్వీనర్ కొమరాల శ్రీనివాస్ మాదిగ, సిటీ కన్వీనర్ కొల్లిపర అరుణ్ మాదిగలు నివాళులు అర్పించారు.
అంబేడ్కర్ 133వ జయంతి సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్యదర్శి రామిశెట్టి అదేశ్వరరావు, కార్యవర్గ సభ్యుడు సిద్ది రవి, మండల కార్యదర్శి ఎం.అంకమ్మరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి కుంచాలంకమ్మరావులు అంబేడ్కర్‌కు ఘన నివాళులర్పించారు. నిరుపేదలకు అల్పాహారం అందజేశారు.



పొన్నూరులో ట్రాక్టర్ నడుపుతున్న మురళీకృష్ణ



పెదకాకానిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న తుల్లిమిల్లి శ్రీనివాసరావు, గోళ్ల జ్యోతి

వాడవాడలా ఘన నివాళి

గుంటూరు రూరల్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు వాడవాడలా ఘన నివాళి అర్పించారు. ఆదివారం ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్ తమ క్యాంపు కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించి అమరావతి రోడ్డులోని లాడ్జి సెంటర్ నందున్న అంబేడ్కర్ విగ్రహం వద్ద పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం రూరల్ మండలంలోని గ్రామాల్లో స్థానిక నేతలు ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు, రూరల్ మండలం, కాకుమాను, పెదనందిపాడు మండలాల్లోని గ్రామాల్లో వినూత్న రీతిలో కార్లు, బైక్‌లతో ర్యాలీ చేపట్టి ఘన నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని భారతావనికి అందించిన ఏకైక నాయకుడు అంబేడ్కర్ అని కొనియాడారు.అంబేడ్కర్ స్ఫూర్తితో బడుగు, బలహీన వర్గాలకు కార్పొరేట్ విద్యను అందిస్తున్న ఏకైక నాయకుడు మన జగనన్న అని తెలిపారు. వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం అందించిన నాయకుడు సీఎం జగన్ అని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులున్నారు.

కాకుమాను: మండలంలోని గ్రామాలలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం కాకుమాను ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి బలసాని కిరణ్ కుమార్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా పయనించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ నల్లమోతు శివరామకృష్ణ, జెడ్పీటీసీ ముజావర్ షేక్ గుల్జార్ బేగం, అంబేడ్కర్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కాకుమాను: పెదనందిపాడు మండలంలోని గ్రామాలలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ 133 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం పెదనందిపాడు ప్రధాన కూడలిలో ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా బలసాని కిరణ్ కుమార్ పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఖాసీం పీరా, గ్రామ సర్పంచ్ దాసరి పద్మారావు, వైఎస్ సర్పంచ్ దివి రాంబాబు, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు సాంబశివరావు, ఏ.బీ.పాలెం సొసైటీ అధ్యక్షులు భూషయ్య, వైస్ ఎంపీపీ కమ్మా సాంబశివరావు, పెదనందిపాడు మాజీ సొసైటీ అధ్యక్షులు దివి నాగేశ్వరరావు, రైతు విభాగం జిల్లా కార్యదర్శి అల్లడి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యుగ పురుషుడు అంబేడ్కర్

ప్రత్తిపాడు: బడుగు, బలహీన వర్గాల తలరాతను మార్చిన యుగ పురుషుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్ అన్నారు. స్థానిక బస్టాండు సెంటరులో ఆదివారం అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ప్రపంచ మేధావి అంబేడ్కర్ అని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగంతోనే నేడు సామాజిక వివక్ష తుడిచి పెట్టుకుపోయిందన్నారు. ఎందరో నేడు ఉన్నత స్థాయిల్లో ఉండటం అంబేడ్కర్ పుణ్యమేనన్నారు. అంబేడ్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా విభాగాల అధినేతలు పాల్గొన్నారు.



అంబేడ్కర్ మార్గం అనుసరణీయం

పెదకాకాని: పౌరుల నైతికాభివృద్ధి ద్వారానే దేశం నిజమైన అభివృద్ధి చెందుతుందని చాటి చెప్పిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎంపీపీ తుల్లిమిల్లి శ్రీనివాసరావు అన్నారు. పెదకాకాని ప్రధాన సెంటర్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలు పురస్కరించుకుని ఆదివారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ఆయన చూపిన మార్గంలో నేటి యువత నడుచుకోవాలన్నారు. అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ పాలన కల్పిస్తోందన్నారు. వర్గాలు, మతాలు, పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు గోళ్ళ జ్యోతి, సర్పంచి గోళ్ళ స్వరూపరాణి, శ్యాంముఖర్జీబాబు, బండ్లమూడి బాను, చక్రి, బద్దెపూడి రమేష్, ముడియాల మల్లికార్జునరెడ్డి, తాడిబోయిన వేణుగోపాలరావు, కారంకి వెంకటేశ్వరరావు, షేక్ నజీర్, కొంకి రామారావు, పెరుమాళ్ళ అనిల్‌కుమార్, పెండెం విజయ్, చిట్టిబాబు, యడ్లపల్లి సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలు గ్రామ గ్రామాన ఘనంగా జరుపుకున్నారు. పెదకాకాని గ్రామంలో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో భారీగా బైక్ ర్యాలీ జరిగింది. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పంచాయతీ కార్యాలయాలు, పెదకాకాని సెంటర్, లూథర్‌గిరి కాలనీ గ్రంథాలయం, వెంగళరావునగర్‌లలో అంబేడ్కర్ యూత్‌ల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ యూత్ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వాడవాడలా అంబేడ్కర్ జయంతి

చేబ్రోలు: చేబ్రోలు మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం అంబేడ్కర్ 134 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఆశయాలు, లక్ష్యాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయా చోట్ల పలువురు వక్తలు సూచించారు.
చేబ్రోలు యడ్లపాటినగర్‌లో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. అంబేడ్కర్ బావజాలకులు జూగుంట రాంబాబు, జూగుంట బాబురావు, చేబ్రోలు సింగరకొండ, పెదప్రోలు సతీష్, బాలజీ, శివయ్య, రాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నారాకోడూరులో..

మండల పరిధిలోని నారాకోడూరు దళితవాడలో స్థానిక నాయకులు అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు.

వడ్లమూడిలో...

మండల పరిధిలోని వడ్లమూడి అన్నపూర్ణమ్మ కాలనీలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వైఎస్సార్ సీపీ నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

చేబ్రోలులో..

చేబ్రోలు మెయిన్‌రోడ్డులోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి పలువురు దళిత సంఘ నాయకులు, వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న కొరివి వినయ్‌కుమార్



లాడ్జి సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బలసాని కిరణ్‌కుమార్



చేబ్రోలులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జూగుంట బాబూరావు

బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్

- గుంటూరు పార్లమెంటు నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య

గుంటూరురూరల్: దేశంలోని బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి, దేశాభివృద్ధికి అనువైన రాజ్యాంగాన్ని రూపొందించిన మేధావి భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. ఆదివారం బుడంపాడు గ్రామంలో స్థానిక నాయకులు రజనీకాంత్, తొట్టి వైఎస్సార్ సీపీ నాయకులు ఏర్పాటు చేసిన అంబేడ్కర్ జయంతి నివాళులు కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్‌తో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ అంబేడ్కర్ మార్గం ప్రతి ఒక్కరికి ఆచరణీయమన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని భారతవానికి అందించిన మహనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బుడంపాడులో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కిలారి వెంకట రోశయ్య, బలసాని

పేదల ఆత్మబంధువు సీఎం వైఎస్ జగన్

- వైఎస్సార్ సీపీ పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ
- చేబ్రోలులో రెండో రోజు ఎన్నికల ప్రచారం



చేబ్రోలులోని కొత్తరెడ్డిపాలెంలో కల్లుగీత కార్మికునితో ముచ్చటిస్తున్న అంబటి మురళీకృష్ణ

చేబ్రోలు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోసారి వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని వైఎస్సార్ సీపీ పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ అన్నారు. మండల కేంద్రమైన చేబ్రోలులో రెండో రోజు ఆదివారం కొత్తరెడ్డిపాలెం పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం అందించిన మంచిని వివరించారు. అవ్వా, తాతలతో కలిసి ముచ్చటించారు. మహిళలు హారతులు పట్టి ఆశీర్వదించారు. స్థానికులు తెలియజేసిన పలు సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించనున్నట్లు తెలిపారు. అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఆ దిశగా పాలన కొనసాగిస్తున్నారన్నారు. అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా పని చేసినట్లు వివరించారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో వివిధ పథకాల ద్వారా రూ.2.60 లక్షల కోట్లు మహిళల ఖాతాలో జమచేశారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటూరి జయపాల్‌రెడ్డి, సీహెచ్ ఆదాం, చొడయ్య, కొల్లి శేషిరెడ్డి, గుంటూరు శ్రీరెడ్డి, ఆర్ శ్రీదేవి, బచ్చు అప్పిరెడ్డి, వెంకట సుబ్బయ్య, భవనం పుల్లారెడ్డి, దినేష్‌రెడ్డి, ఆరమళ్ల రవీంద్ర, గుంటూరు బాబు, పసుపులేటి శ్రీనివాసరావు, చందు సాంబశివరావు, కొక్కిలగడ్డ కిరణ్ కుమార్, బి విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు. చేబ్రోలు మండలం మంచాల గ్రామంలో కోట సీతారావమ్మ వర్ధంతి కార్యక్రమంలో ఆదివారం మురళీకృష్ణ పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



కొత్తరెడ్డిపాలెంలో ఎన్నికల ప్రచారం

శిక్షణ తరగతులకు విధిగా హాజరుకావాలి

నెహ్రూనగర్: ఎన్నికల కమిషన్ ఆదేశాల ఈ నెల 15,16 తేదీల్లో ఏసీ కాలేజీలోని మొదటి అంతస్తు లైబ్రరీ బిల్డింగ్‌లో మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణకు పీఓ(పోలింగ్ ఆఫీసర్)లు, ఏపీఓ(అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్)లు విధిగా హాజరుకావాలని నగర కమిషనర్, తూర్పు ఆర్వో కీర్తి చేకూరి ఆదేశించారు. ఏసీ కాలేజీలోని ట్రైనింగ్ సెంటర్‌ను ఆదివారం ఆమె పరిశీలించారు. అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఆర్‌ఓ వెంకటలక్ష్మి, సిటీ ప్లానర్ ప్రదీప్, డీఈఈ రమేష్ బాబు, ఏఈ సునీల్, మేనేజర్ యస్.యన్. ప్రసాద్, సూపరింటిండెంట్లు పద్మనాభరావు, శివన్నారాయణ, రెహమాన్ పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న నగర కమిషనర్, తూర్పు ఆర్వో కీర్తి చేకూరి

న్యాయ వ్యవస్థ పరిరక్షణకు పాటుపడాలి

నగరంపాలెం: న్యాయ వ్యవస్థ పరిరక్షణకు న్యాయవాదులంతా పాటుపడాలని వక్తలు పేర్కొన్నారు. ఇటీవల గుంటూరు బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కాసు వెంకటరెడ్డి, జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాది (జీపీ)గా నియమితులైన మార్పెళ్ల వెంకటసుబ్బారెడ్డిలను రెడ్డి జనాభ్యుదయ మండలి ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. న్యాయమైన తీర్పులు వెలువరించడానికి, న్యాయవ్యవస్థ ప్రక్రియను నిర్వహించేందుకు తోడ్పాటు అందించాలని వక్తలు కోరారు. సభకు మండలి అధ్యక్షుడు అంజిరెడ్డి అధ్యక్షత వహించగా, బార్ కౌన్సిల్ సభ్యులు వట్టిజొన్నల బ్రహ్మారెడ్డి, మాజీ అధ్యక్షులు పోలూరి వెంకటరెడ్డి, పలువురు న్యాయవాదులు, మండలి సభ్యులు పాల్గొన్నారు.



వెంకటరెడ్డి, వెంకట సుబ్బారెడ్డిలకు సత్కారం